www.aksharadarbar.com
శుక్రవారం 26, ఏప్రిల్ 2024

అక్షర దర్బార్
voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :73 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

30న రేగొండకు సీఎం రేవంత్



జన జాతర సభ నిర్వహణకు స్థల పరిశీలన

02

వేడుకలకు సన్నాహాలు

- 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం
- ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ పిలుపు

04

10 మంది నామినేషన్ల తిరస్కరణ

లోకసభ ఎన్నికల నామినేషన్ల పరిశీలన శుక్రవారం జరిగింది. ఈనెల 18నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించిన విషయం తెలిసిందే. 58 మంది 89 నామినేషన్లు వేశారు. వీటి పరిశీలన కలెక్టరేట్ లో ఎన్నికల అధికారులు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 58 మందిలో 10మంది నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. అఫిడవిట్ లో అన్ని కాలమ్స్ పూరించని, ప్రతిపాదితులు సంతకం చేయని కారణంగా స్వతంత్ర అభ్యర్థిగా బాబుమోహన్ వేసిన నామినేషన్ తిరస్కరణకు గురైంది. అన్ని కాలమ్స్ పూరించని కారణంగా ఎన్నికల అధికారులు నోటీసులు ఇచ్చినప్పటికీ తిరిగి అఫిడవిట్ ఇవ్వడంలో ఆయన విఫలమయ్యారు. ఫారం ఏ, బీ సమర్పించని కారణంగా బీజేపీ తరపున నామినేషన్ వేసిన కొండేటి శ్రీధర్ నామినేషన్ ను అధికారులు తిరస్కరించారు. ఫారం ఏ, బీ సమర్పించకపోవడం, ఒకరు మాత్రమే ప్రతిపాదించిన కారణంగా బీఆర్ఎస్ తరపును నామినేషన్ వేసిన అందె యాకయ్య, అమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి పాల్వాయి లక్ష్మీనారాయణ పత్రాలను అధికారులు ఆమోదించలేదు. స్వతంత్రులుగా నామినేషన్ వేసిన ప్రభాకర్, కర్ణాకర్, సంపత్, కావ్యశ్రీ, శంకర్, సురేష్ వేర్వేరు కారణాల రీత్యా నామినేషన్లను ఎన్నికల అధికారులు రిజక్ట్ చేశారు.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

'కొండ'కు సమాచారం లేకుండా కాంగ్రెస్ కండవా కప్పుకున్నసుధారాణి

కాంగ్రెస్‌లో మేయర్ కాక

- మేయర్ హస్తం గూటికి చేరడంపై కాంగ్రెస్ కార్పొరేటర్ల నిరసన
- ఆమెపై త్వరలో అవిశ్వాసం పెడతామని వార్నింగ్
- సుధారాణి రాజీనామాకు బీఆర్ఎస్ కార్పొరేటర్ల డిమాండ్
- అడ్డదారిలో కాంగ్రెస్ పార్టీలో చేరిందని విమర్శలు
- వరంగల్ తూర్పులో పొలిటికల్ హీట్
- లోకసభ ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకత్వంలో కలవరం

02

మేయర్ గుండు సుధారాణి ఉక్కిరి బిక్కిరవుతున్నారు. కొద్ది రోజుల కిందట కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య కాంగ్రెస్ చేరడాన్ని ఆ పార్టీ నేతలు సహించలేదు. కడియం విషయాన్ని మరిచిపోకముందే తాజాగా సుధారాణి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంపై నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అటు బీఆర్ఎస్ పార్టీ, ఇటు కాంగ్రెస్ నేతల ఆరోపణలు, విమర్శలతో తల పట్టుకున్నారు. ఆమె ఆగమనంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పొలిటికల్ హీటెక్కింది. స్థానిక శాసన సభ్యురాలు, మంత్రి కొండా సురేఖకు తెలియకుండానే కాంగ్రెస్ పార్టీలో చేరడంపై అంతా విస్మయం చెందారు. ఇది జీర్ణించుకోని కొందరు కార్పొరేటర్లు ఆమెపై అవిశ్వాసం పెడతామని హెచ్చరించారు. మరో వైపు బీఆర్ఎస్ నేతలు సైతం గుండుపై నిప్పులు చెరుగుతున్నారు. గులాబీ పార్టీలో గెలిచి మేయర్ పదవి అలంకరించిన ఆమె ఇప్పుడు పార్టీ మారడం సరైంది కాదని, వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు డిమాండ్ చేస్తున్నారు. అడ్డదారిలో హస్తం గూటికి చేరిందని కొందరు నేతలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. మొత్తంగా మేయర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం నగరంలో చర్చనీయాంశమైంది.

–అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు

భూపాలపల్లి జిల్లా బాల రక్షా భవన్‌లో నియామకాలపై ఫిర్యాదులు

04

- అక్రమార్జన కోసం నకిలీలకు కొందరు అధికారుల హెల్ప్
- ఈ నియామకాల్లో కోఆర్డినేటర్ కీలకంగా వ్యవహరించాలని ఆరోపణ
- కొందరు ఉద్యోగులు అందుబాటులో ఉండని వైనం
- ఫిర్యాదులపై నిఘా విభాగాల అధికారుల ఆరా
- కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

బాలల సంరక్షణ కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న బాల రక్షా భవన్ లు కొందరికి బంగారు బాతు గుడ్డుగా మారాయి. వారు వీటిని తమ ఆదాయ వనరుగా వినియోగించుకుంటున్నారు. ఈ బాల రక్షా భవన్ లలో పనిచేస్తున్న కొందరు అధికారులు, ఉద్యోగులది ఇదే పరిస్థితి. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన బాల రక్ష భవన్ లలో ఉద్యోగ నియామకాల్లో కొందరు అధికారులు అందిన కాడికి దండుకుంటున్నారు. తమతో అవగాహన కుదుర్చుకున్న అభ్యర్థులకు నియామకాల్లో అవకాశం కల్పిస్తున్నారు. అక్రమార్జన కోసం నకిలీ సర్టిఫికెట్లతో అనర్హులను సైతం ఉద్యోగులుగా నియమించడంలో సఫలీకృతం అవుతున్నారు. భూపాలపల్లి జిల్లా బాల రక్షాభవన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన జరిగిన కొన్ని ఉద్యోగ నియామకాల్లో ఇదే చోటు చేసుకున్నట్లు తాజాగా ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులకు ఫిర్యాదులు అందాయని తెలిసింది. ఈ బాల రక్షా భవన్ లో నియమితులైన ఉద్యోగుల్లో కొందరు నకిలీ సర్టిఫికెట్లతో ఇక్కడ ఉద్యోగులుగా చేరారనే సమాచారంతో నిఘా విభాగాల అధికారులు ఆరా తీస్తున్నారు. – అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి